


సోమవారం | 3 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 3


## డాక్టర్ వాసిరెడ్డి రామనాథనికి పుట్టినరోజు శుభాకాంక్షలు

- తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల శామ్యూల్



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాథం పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందల శామ్యూల్ మాజీ ఎంపీటీసీ దోమందుల రాణి ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ మధిర చరిత్రలోనే ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక వ్యక్తి దాదాపు 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన గొప్ప నాయకుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అలుపెరగని పోరాటయోధుడు రామనాథం అని ఆయన కొనియాడారు

## రైతు కి అండగా ఉంటాం పంట నష్టపరహార నివేదిక ఇవ్వండి : ఎమ్మెల్యే రాగమయి



- నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో సమావేశం

**సత్తుపల్లి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి):** ఇటీవలన రైతులను నిండా ముంచిన మొంధా తుఫాను వలన రైతుల పంట నష్టం జరిగి రైతులు ఆవేదన చెందుతుండటంతో, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలోని సత్తుపల్లి,వేంసూర్, పెనుబల్లి,కల్లూరు,తల్లాడ వ్యవసాయ అధికారులతో శనివారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు కచ్చితంగా అండగా ఉంటామని, ప్రతి ఒక్కరూ ఆయా వ్యవసాయ అధికారులు నేరుగా రైతులను కలిసి,వంట నష్ట వివరాలను నమోదు చేసి నివేదిక ఇవ్వాలని తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉండండి, వారి పంటలను పరిశీలించండి వారి అభివృద్ధి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు జరగవద్దు అని, గతంలో కొన్ని సంఘటనలు జరిగాయని అవి పునరావృతం జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. పంట నష్ట నివేదికను తయారుచేసి అందిస్తే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఇస్తానని,ప్రభుత్వం తరపున రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్ రెడ్డి, ఏవోలు శ్రీనివాసరావు, రామ్మోహన్, ఏ ఈ ఓ లు ఆశాజ్యోతి లు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు మద్దులపల్లి విద్యార్థిని చరితశ్రీ ఎంపిక...

**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆటల పోటీల్లో మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన మాదరబోయిన చరితశ్రీ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.చరితశ్రీ ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది.అండర్-14 బ్యాడ్మింటన్ పోటీల్లో చరితశ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇది మూడోసారి.ఈ సందర్భంగా చరితశ్రీ ని పాఠశాల ఉపాధ్యాయులు,మిత్రులు,బంధువులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా సహకార అధికారి: గంగాధర్



**పాలేరు ఆర్సి నవంబర్ 2 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండలం జక్కేపల్లి సొసైటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి గంగాధర్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జక్కేపల్లి సొసైటీ అధ్యక్షులు నలబోలు చంద్రారెడ్డి, పాలకవర్గ సభ్యులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దశరథ రామ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, గ్రామ నాయకులు పెదవీటి శ్రీనివాస్ రెడ్డి, రామిని అనంత రామిరెడ్డి రెడ్డి, కొత్త నరేందర్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, యాస విష్ణువర్ధన్ రెడ్డి, కొత్త ముకుంద రెడ్డి, కొత్త అనంత రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, కళ్లెం అంజి రెడ్డి పాల్గొన్నారు.

## 1లక్ష 30 వేల రూపాయల స్కాలర్షిప్పలను పేద పద్మశాలి విద్యార్థులకు, వికలాంగులకు పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్పిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు .



రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు.అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు,వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బండారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి ,రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## అయ్యప్ప దీక్షాదారులకు బిక్ష అందించిన దూదిపాళ్ల రాంబాబు



**సత్తుపల్లి నవంబర్02(ప్రజా జ్యోతి )** పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు 350 మంది దీక్షా దారులకు ఆదివారం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విశేషమైన కార్తీక మాసంలో దీక్ష దారులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఇటువంటి గొప్ప అవకాశం కలిగించిన ఆలయ ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు గారి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పోలిశెట్టి శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాస్,అయ్యప్ప స్వామి శేష వస్త్రాలు అందజేసి నవంబర్ 5వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు ఆలయంలో ప్రతి రోజు చిన్న పడిపూజ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలజాల చంద్రరావు, జంగా సత్యనారాయణ, మాధవరెడ్డి మురళి కృష్ణ, ముత్తా వెంకటేశ్వరరావు, గోదా సురేష్ పాల్గొన్నారు.

## షాది ఖానా కమిటీని సన్మానించిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన షాది ఖానా కమిటీ నంబర్స్ ని సన్మానించిన ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ఆదివారం సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో షాది ఖానా అభివృద్ధి కోసం నిధులు, నిక్షేపాలు అందిస్తూ కమిటీ నాయకులు అందరితో మంచి స్వభావముతో కలిగి ఉండి కమిటీని ముందుకు సాగి నింపాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న సింగరేణి మండల నాయకులు.



**కారేపల్లి, నవంబర్ 2, ప్రజా జ్యోతి:** ఈనెల 11వ తారీఖున జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం విస్తృతంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ అభివృద్ధిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. వారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. ఈ ప్రసార కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, ఎండి యాకుబ్ పాషా, భూక్యా సంతోష్,తోగారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

- ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి మరో మైలు రాయి కానున్న సత్తుపల్లి కేంద్రం
- సమాన విద్యా, సమాన సమాజ స్థాపన ధ్యేయంగా ఉద్యమిద్దాం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను అడ్డుకునే దిశగా,సమానత్వ సమాజ స్థాపనకు సంకల్పంగా, నవంబర్ 4వ తేదీన సత్తుపల్లి కేంద్రంగా పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ తెలిపారు.స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి.డి.యస్.యూ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ విద్యా రంగం మరింత దెబ్బతిందని విమర్శించారు.ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్‌లలో నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.శాస్త్రీయ,ప్రజా విద్యా పరిరక్షణ, ఉద్యోగ–ఉపాధి అవకాశాల సాధనకై పి.డి.యస్.యూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు.1960లలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ప్రభావంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా పుట్టిన పి.డి.యస్.యూ,జార్జ్ రెడ్డి వంటి వీర విద్యార్థుల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు.ఈ మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో మరో మైలురాయి కానున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, వెంకటేష్ శ్రీను, స్టాలిన్, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు డిమాండ్




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు పాఠశాల ఉపాధ్యాయుడు నీలం అజయ్ కుమార్ 37 సంవత్సరాల పాటు నిర్విరామ సేవలు అందించారని, పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం ఆదివారం స్థానిక శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఫెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీలం అజయ్ కుమార్ వృత్తి ధర్మాన్ని కచ్చితంగా పాటించిన సత్యనిష్ఠ ఉపాధ్యాయుడు. సమయపాలన, సౌమ్యత, శ్రద్ధతో పనిచేసి విద్యార్థుల్లో శ్రమ, క్రమశిక్షణ, విలువల పట్ల అవగాహన పెంచారు. ఆయన బోధనలో రూపుదిద్దుకున్న వందలాది మంది విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాల్లో ఉన్నారని ప్రశంసించారు. అలాగే యుటిఎఫ్ కార్యకలాపాల్లో నీలం అజయ్ కుమార్ పాత్ర విశేషమని పేర్కొంటూ సంఘానికి అంకితభావంతో సేవలందించి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ విద్యార్థులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొని నీలం అజయ్ కుమార్ గారిని సన్మానించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు చావా.రామకృష్ణ, బండారు నరసింహారావు, కృష్ణారావు, ఐలూరు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి వీరయ్య సాంబశివరావు, వెంకట నరసయ్య నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయ సంఘ నాయకులు నంద్రు. వెంకటేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, నాగూర్ వలి, రామకృష్ణ, శివపార్వతి, కావ్య, ఫాతిమా, సైదారావు, యామిని, నాగమల్లేశ్వరి, రత్నకుమారి కాజా, భరత్, నాగేశ్వర రావు ,రవి కుమార్, కంచర్ల శ్రీనివాస రావు, మదన్ మోహన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, నాగరాజు, వీరయ్య, సాంబశివరావు, సాంబయ్య, మీర ఖాన్, లక్ష్మణరావు, ఇస్మాయిల్, రాజారావు, అజయ్ కుమార్ గారి బంధుమిత్రులు, పెన్షనర్ నాయకులు సాంబయ్య, మీరా ఖాన్, లక్ష్మణరావు, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి..

- మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా..

**తల్లాడ, నవంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):** తాడిత పీడిత ప్రజల రాజ్యం కోసం విప్లవ ఉద్యమంలో పనిచేస్తూ బూటకపు ఎన్కౌంటర్లకు, రాజ్య హింసకు, భూస్వామ్య ,పెట్టుబడుదారి వర్గాల శత్రుదాడులకు ప్రాణాలర్పించిన విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్ట లేనివని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా అన్నారు. శనివారం తల్లాడ పట్టణంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని "అమరవీరుల సంస్మరణ" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ8 దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో స్వదేశీ పాలకులు దేశంలో కులం, మతం, పేదరికం, నిరుద్యోగాన్ని రూపుమాపి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్



రెడ్డి ప్రభుత్వాలు స్వదేశీ ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు మోకరిల్లి దేశ సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా నాగేశ్వరావు రామకృష్ణ వెంకటి కిషోర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు సత్యం రాఘవ పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండల నవతరం ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకు ఆర్థిక చేయూత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన, కూరపాటి మైనర్ బాబు ఇటీవల పక్షవాతం గురై వైద్యం చేయించుకొని ఇంటి వద్దనే నిస్సాహస్థితిలో జీవిస్తున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న ఎరుపాలెం మండలం నవతరం గ్రూప్ సభ్యులు, గౌరవ అధ్యక్షులు దోమందల శామ్యూల్ ఆధ్వర్యంలో మైనర్ బాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం, సుమారు 12వేల రూపాయలు సేకరించి ఆయనకు అందించారు ఈ సందర్భంగా నవతరం అధ్యక్ష కార్యదర్శులు కోటా లోకేష్ మేకల రమేష్ మాట్లాడు తూ మానవసేవే మాధవసేవ అని సామాజిక కార్యక్రమాల్లో నవతరం ఎల్లప్పుడు ముందుంటుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆంగ్ల సీనియర్ ఉపాధ్యాయులు నవతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు ట్రెజరర్ సగుర్తి ముత్యాల రావు ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూరపాటి ప్రభాకర్ గౌరవ పెద్దలు కూరపాటి కోటేశ్వరరావు కూరపాటి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డాక్టర్ వాసిరెడ్డి రామనాధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు

- **మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్**

**మధిర ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవీ మాట్లాడుతూ మధిర రాజకీయ చరిత్రలో ఆయనది ఒక ప్రముఖ స్థానమని ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దర్శనికులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సుమారు 1987 నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మధిర పట్టణంలో ప్రజా వైద్యశాల పేరుతో ప్రజలకు సేవ చేసేందుకు ఓ వైద్యశాలను ఏర్పాటు చేసి ప్రాణదాతగా పేరు గడిచారని ఆయన ఒక గొప్ప సేవ తత్వం గలనాయకుడు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న నిస్వార్ధపరుడని జీవి కొనియాడారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ ఇటు రాజకీయంలోను అటు ప్రజాసేవలోనూ వారి జీవిత ప్రస్థానాన్ని సాగిస్తూ మధిర గ్రామ సర్పంచ్ గా మార్కెట్ కమిటీ చైర్మన్గా విజయవాడ కనకదుర్గ పాలకమండలి సభ్యులుగా టిడిపి రాష్ట్ర నాయకులుగాసుమారు 40 సంవత్సరాలు పాటు ప్రజా జీవితంలో అలుపెరగని పోరాటయోధుడుగా నాయకుడిగా తన వయసును కూడా లెక్కచేయకుండా ప్రజా సేవ కొనసాగిస్తున్న గొప్ప నాయకుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అరుణ్ పేర్కొన్నారు. డాక్టర్ రామనాథం మాట్లాడుతూ నా మీద ప్రేమతో ప్రత్యేకంగా వచ్చి నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ కార్యవర్గ సభ్యులు వేల్పుల పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు




**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోనీ బనిగండ్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయ వృత్తి సమాజంలోని అత్యున్నతమైనదని అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థితిలో నిలబెట్టేది ఉపాధ్యాయుడైనని ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అయిలూరు వెంకటేశ్వరరెడ్డి మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణ చంద్రా రెడ్డి శీలం శ్రీనివాస్ రెడ్డి అనుమోలు కృష్ణారావు పాషా తదితర నాయకులు పాల్గొని అజయ్ కుమార్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు

## ఈనాడు విలేఖరి మూర్తికి సతీ వియోగం



**వేంసూరు, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)** వేంసూరు ఈనాడు విలేఖరి మూర్తి సతీమణి హైమావతి ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆమె భౌతికకాయానికి పూలదండలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన ఎర్రుపాలెం మండలం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాస రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలం పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఎర్రుపాలెం మండలం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా టిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు గారు జిల్లాకు జరుగుతున్న నష్టాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాడుతుంటే తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని.ప్రశాంతంగా ఉన్న జిల్లాను భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందని.రాష్ట్రంలో అరాచక పరిపాలన నడుస్తుందని.గత 10సం.లో ఎప్పుడు ఇలాంటి నీచ పరిస్థితులు చూడలేదని కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన 2సం.లోనే రాష్ట్రం మొత్తం రౌడీ రాజ్యం నడుపుతుందని.సామాన్య ప్రజలు సైతం భయపడే పరిస్థితి నెలకొందని.దాడి జరిగే సమయంలో నాయకులు లేదా కార్యకర్తలు ఉండి ఉంటే వారిని హత్య చేసేవారని.ఈ దాడికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకపోతే వెంటనే దాడికి పాల్పడిన వారినీ అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలన్నారు